క్లుప్తంగా

21 రోజుల్లో రైతులకు రూ.21 కోట్ల రుణాలు



మహబూబ్‌నగర్ (వ్యవసాయం): రాష్ట్ర దశాబ్ది వేడుకలను పురస్కరించుకుని 21 రోజుల్లో రూ. 21 కోట్ల రుణాలను రైతులకు మంజూరు చేయనున్నామని డీసీసీబీ వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సాగు, తాగునీటికి కొదవలేదని అన్నారు. పల్లెలు, పట్టణాల్లో 24 గంటల విద్యుత్ సౌకర్యం నిరంతరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ టి.లక్ష్మయ్య, బ్యాంకు జనరల్ మేనేజర్ ఎస్.వెంకటేష్, డీజీఎంలు లింబాద్రి, జనార్దన్‌తో పాటు ఏజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

హజ్‌యాత్రికులకు సన్మానం

జడ్చర్ల: బాదేపల్లిలోని ఫజల్‌బండ మదీనా మసీద్‌లో శుక్రవారం హజ్ యాత్రికులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. యాత్రకు వెళ్తున్న మోయాజొద్దీన్, మక్సూద్, అబ్దుల్ ఖదీర్, అజీమ్, హమీద్‌అలీ తదితరులు ఉన్నారు. మోయిజొద్దీన్, మినాజ్, రషీద్, ఖయ్యూం, గౌస్, సలీం పాల్గొన్నారు.

నేటి నుంచి రేషన్ డీలర్ల నిరవధిక సమ్మె

మహమ్మదాబాద్: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున శనివారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ఉమ్మడి మండలాల అధ్యక్షుడు లక్ష్మయ్య, గోపాల్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'వస్తే గౌరవ వేతనం, పోతే రేషన్ షాపు' నినాదంతో సమ్మెలకు వెళ్తున్నట్లు వివరించారు. కొన్ని దఫాలుగా రేషన్‌డీలర్లు ప్రభుత్వానికి సమస్యలతో కూడిన వినతులను చేసినా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు సమ్మెకు పిలుపునిచ్చామన్నారు.
గండీడ్: రేషన్ డీలర్లు శనివారం నుంచి సమ్మె నిర్వహించనున్నారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు గోపాల్ వివరాలు తెలిపారు.

హైమాస్ లైట్ల ఏర్పాటుకు భూమిపూజ

నవాబుపేట: మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయం వద్ద 4 హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి నిధుల నుంచి మంజూరు చేసినట్లు ఆలయ చైర్మన్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు దేవాలయ ఆవరణలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ జంగమ్మ, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడకారులకు సన్మానం

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.
గండీడ్: ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న మండలానికి చెందిన క్రీడాకారులను శుక్రవారం సన్మానించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. వీరిలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న వినోద్, సురేష్, రాజేందర్ ఉన్నారు. అదేవిధంగా పీఈటీలు రమేష్‌బాబు, అంజయ్య, నాగమణిని సత్కరించారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీఈఓ శంకర్‌నాయక్, కోఆప్షన్ సలీం, సర్పంచ్ చంద్రకళ, పీఏసీఎస్ డైరెక్టర్ రాంరెడ్డి, ఏఈలు రాబర్ట్, ముతీమ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగి, టీకప్ కాన్సెప్ట్‌ల పరిశీలన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ జంక్షన్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్, గౌతమ బుద్ధుని విగ్రహాలను రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ చైర్మన్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ఫిరంగి, వృక్షో రక్షిత, టీకప్ కాన్సెప్ట్‌లను ఆసక్తిగా తిలకించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, 7వ వార్డు కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశదిశలా సంబురాలు



దేవరకద్రలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: మహబూబ్‌నగర్‌లో ఎంపీపీ సుధాశ్రీ,, మహబూబ్‌నగర్ అర్బన్, రూరల్ తహసీల్దార్లు పార్థసారథి, పాండు జాతీయ పతాకాలను ఎగురవేశారు. వైస్ ఎంపీపీ అనిత, ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కేసీ నర్సింహులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెప్మా కార్యాలయంపై మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, ముడా కార్యాలయంలో చైర్మన్ గంజి వెంకన్న జెండాలను ఎగుర వేశారు.

జిల్లాకోర్టులో

జిల్లా కోర్టు భవనంపై ఇన్‌చార్జ్ న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేశారు. అదేవిధంగా జిల్లా బార్ అసోసియేషన్ భవనం ఎదుట అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. న్యాయమూర్తి పద్మ, పీపీలు బెక్కం జనార్దన్, సతీష్ కుమార్, రాజు, మనోహర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పీయూలో

పాలమూరు యూనివర్సిటీలో వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ గిరిజ, అధ్యాపకులు మధుసూదన్‌రెడ్డి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి మనోజ్, జయశ్రీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

జిల్లాకేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.
జిల్లా కేంద్రంలోని యువజన, క్రీడాశాఖ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. డీవైఎస్ఓ శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు.
కింగ్‌షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్‌పాషఖాద్రీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. క్లబ్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ఉపాధ్యక్షులు హమీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

- జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ,సీఐ రమేశ్‌బాబు, మున్సిపల్‌చైర్‌పర్సన్ లక్ష్మి, మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు తమ తమ కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు.
- మిడ్జిల్‌లో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖా, తహసీల్దార్ రాజీవ్‌రెడ్డి, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎస్ఐ రామ్‌లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
- దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, మార్కెట్ చైర్మన్ విజయ, వైస్ ఎంపీపీ సుజాత, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏడీఏ యశ్వంత్‌రావు, ఏఓ రాజేందర్ అగర్వాల్, మండల నాయకులు పాల్గొన్నారు.
- అడ్డాకులలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.
మహమ్మదాబాద్‌లో తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్ఐ సైదయ్య తదితరులు పాల్గొన్నారు.
- నవాబుపేటలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, రైతుబంధు మండల చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీలత, ఎస్ఐ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.
- హన్వాడలో ఎంపీపీ బాల్‌రాజు, జెడ్పీటీసీ విజయ నిర్మల, తహసీల్దార్ బక్కశ్రీనివాసులు, ఎంపీడీఓ ధనుంజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.
గండీడ్‌లో ఎంపీపీ మాధవి, తహసీల్దార్ జ్యోతి, వైద్యాధికారి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.
- బాలానగర్‌లో తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీపీ కమల, జెడ్పీటీసీ కల్యాణి ఆయా శాఖల అధికారులు, పుర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.
రాజాపూర్‌లో తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీఓ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.
- భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఎంపీపీ కదిరె శేఖర్ రెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.
- కోయిల్‌కొండలో ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్ భాస్కర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కృష్ణయ్య, ఎంపీడీఓ జయరాములు, తహసీల్దార్ ప్రేమ్‌రాజ్, భీంరెడ్డి, విద్యాసాగర్, మల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.
- దేవరకద్ర మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు అంజన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోయిలకొండలో..



బాలానగర్‌లో..



జడ్చర్లలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు



రాజాపూర్‌లో..



జిల్లా గ్రంథాలయంలో..



పీయూలో మాట్లాడుతున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్



భూత్పూర్‌లో..



మిడ్జిల్‌లో..



హన్వాడలో..



గండీడ్‌లో..



నవాబుపేటలో..



శాఖాపూర్‌లో..



మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో..



జిల్లా యువజన, క్రీడాశాఖ కార్యాలయంలో..



మహమ్మదాబాద్‌లో..



మహబూబ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో..

సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం నుంచి క్లాక్‌టవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి కృతజ్ఞతగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలు ఏ లక్ష్యం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారో, ఇప్పుడు ఆ లక్ష్యం నెరవేరడం లేదన్నారు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రంలో ఎక్కడికక్కడ అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో యావత్తు తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్‌పార్టీ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు రంగారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, వసంత, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, సాయిబాబా, రాములుయాదవ్, రాఘవేంద్రరాజు, మల్లు నర్సింహారెడ్డి, అవేజ్, అజ్మత్‌అలీ, రమేశ్ పాల్గొన్నారు.
జడ్చర్లలో అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు అశోక్‌యాదవ్, నిత్యానందం, వంశీచారీ, మినాజ్, ఖాజపాష తదితరులు పాల్గొన్నారు.

- మహమ్మదాబాద్‌లో పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, నాయకులు రాధారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- హన్వాడలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.
- నవాబుపేటలో జిల్లా నాయకులు బంగ్లారవి, ఎంపీటీసీ తులసీరాంనాయక్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.
- భూత్పూర్‌లో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర నాయకులు సాధిక్ తదితరులు ఉన్నారు.
- అడ్డాకులలో విజయమోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సయ్యద్ షఫి, బాలరాజు, శ్రీహరి, బుచ్చన్నగౌడ్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.
- దేవరకద్రలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, సర్పంచ్ విజయలక్ష్మీ పాల్గొన్నారు.
- గండీడ్‌లో ఎంపీటీసీ బాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, హరిశ్చందర్, బాల్‌రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో వేడుకలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీఎన్‌జీఓ భవన్‌పై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి చంద్రనాయక్, సహాయ అధ్యక్షుడు క్రాంతికుమార్‌గౌడ్, స్పోర్ట్ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, ఉపాధ్యక్షుడు దామోదర్, జాయింట్ సెక్రటరీ వెంకట్ రాంరెడ్డి, రవీంద్రనాథ్, దివ్య, గిరిమోహన్‌రెడ్డి, మలయ్య, యాదయ్య, ప్రియాంక పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

నేడు రైతువేదికల్లో ఉత్సవాలు

హన్వాడ: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతువేదికల్లో శనివారం నుంచి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బక్కశ్రీనివాసులు, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఏఓ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మేరకు సంయుక్తంగా వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. మొదటిరోజు(శనివారం) వ్యవసాయం అభివృద్ధిపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి రైతులు అధికసంఖ్య తరలి రావాలని కోరారు. అదేవిధంగా క్లస్టర్‌లోనూ కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరించారు.


స్కూల్ స్వీపర్లకు న్యాయం చేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): స్కూల్ స్వీపర్లకు న్యాయం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జెడ్పీ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భవించి పది సంవత్సరాలు గడిచినా స్వీపర్ల జీవితాల్లో మార్పు రాలేదని అన్నారు. కనీస వేతనాలు నెలకు రూ.25 వేలు ఇవ్వాలన్నారు. నాయకులు బాలగౌడ్, చంద్రాయుడు, బాలనాగయ్య, శ్రీరాములు, నర్సిములు, వెంకటయ్య, పాషా, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ఆపరేటర్‌కు గాయాలు

నవాబుపేట: రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలైన ఘటన శుక్రవారం చోటుకుంది. జంగమయ్యపల్లి సమీపంలో కొల్లూర్ రోడ్డులో కొందుర్గు నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న కారు నవాబుపేట నుంచి కొల్లూర్ వెలుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బైక్ పై వస్తున్న కొల్లూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా ఆంజనేయులుకు గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా కారు సైతం రెండు పల్టీలు కొట్టి బోల్తా పడడంతో అందులో ఉన్న నలుగురికి పాక్షికంగా గాయాలు అయినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. కాగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ పురుషోత్తం తెలిపారు.

తిరుమలలో అఖండ భజన



మహమ్మదాబాద్: మండల కేంద్రానికి చెందిన శ్రీ బాలాజీ మల్లికార్జున భజనభక్త మండలి తిరుమలలో అఖండ భజన సంకీర్తనలు ఆలపించారు. మండల కేంద్రం నుంచి గురువారం బయల్దేరిన భక్తులు శుక్రవారం అఖండహరినామ సంకీర్తనలతో మారుమోగించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీనయ్య, రాంచందర్, నర్సిములు, జెట్టినర్సిములు, మహేందర్, రాములు, శ్రీనివాస్, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక వన్‌టౌన్‌చౌరస్తా నుంచి ఆర్టీవో కార్యాలయం వరకు (హైదరాబాద్ – రాయచూరు-167) జాతీయ రహదారిపై రూ.కోటితో చేపట్టే సెంట్రల్ లైటింగ్ పనులకు శుక్రవారం రాత్రి రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్లు లక్ష్మీయాదగిరిగౌడ్, సంధ్యశ్రీనివాస్‌రెడ్డి, అంజాద్, పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ లక్ష్మీకాంత్‌రాథోడ్, మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, డీఈఈ బెంజమిన్ తదితరులు పాల్గొన్నారు.

దేవుని మార్గంలో నడిస్తేనే జీవితం పరిపూర్ణం



స్టేషన్ మహబూబ్‌నగర్: దేవుని మార్గంలో నడిచినప్పుడే జీవితాలు పరిపూర్ణం అవుతాయని గుంటూర్‌కు చెందిన పాస్టర్ సాదు సుందర్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఆర్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో జీసస్ పవర్ అపోస్టలిక్ మినిస్ట్రీస్, దాసరి సోదరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ రిట్రీట్ కార్యక్రమం శుక్రవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సాదు సుందర్‌సింగ్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో 350 మంది చిన్నారులు పాల్గొన్నారు. పాస్టర్లు ఏఆర్.పాల్‌సన్ (జంగారెడ్డిగూడెం), జాన్‌సన్ (తణుకు), నిర్వాహకులు దాసరి సుందర్, దాసరి ప్రసాద్, దాసరి సామ్యేల్, కిరణ్, బెంజిమెన్, సెదక్, గుర్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన వారే ఓట్లు అడగాలి

జడ్చర్ల: అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసిన వారికే వచ్చే ఎన్నికలలో ఓట్లు అడిగే అర్హత ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న తనతో ఇతరపార్టీల నాయకులు పోల్చుకోవడమే తగదన్నారు. ప్రజలు అభివృద్ధి చేసిన వారి వైపు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ముడా డైరెక్టర్‌లు ఇమ్ము, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ

జర్నలిస్టులకు ఇంటి స్థలాలను స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టాలు పంపిణీ చేయడంపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శశిధర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

బాలానగర్: నేరళ్లపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో ఓ దివ్యాంగుడికి సొంత ఖర్చులతో అందజేసిన త్రీవీలర్ స్కూటీని పరిశీలించారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ కమల, దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే తెలంగాణ



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ, ఇతర అధికారులు

మహబూబ్‌నగర్ క్రైం: ఎందరో ప్రాణాలు చేసిన ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని ఎస్పీ కె.నరసింహ అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలలో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వకంగా పోలీసింగ్ ఉంటుందన్నారు. అదనపు ఎస్పీలు రాములు, సురేష్‌కుమార్, డీఎస్పీలు రమణారెడ్డి, శ్రీనివాసులు, ఏవో రుక్మిణీభాయ్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ రామకిషన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పీపీ బెక్కం జనార్దన్, డాక్టర్ శ్యామూల్, ఐఎంఏ అధ్యక్షుడు రామ్మోహన్, మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మీ, సయ్యద్అహ్మద్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.